

# పెద్దంతరం

గాదె లక్ష్మమ్మ

"చూడమ్మా! మనది సంప్రదాయమైన కుటుంబం. కొన్ని ఆచారాలు పాటించాలి. నా కొడుకు కోరిక మేరకు పెళ్ళి కొత్త పద్ధతిలో జరిగింది. వాడు మొగవాడు. మా యింటికి వారసుడు. నువ్వు వాడి భార్యవు. అన్నింటా వాడికన్న చిన్న. మీ మామగారు నాకన్న పెద్దవారు. అందుకని ఆయన్ని మీరు అని మన్నిస్తాను. మీ నాన్నగారు మీ అమ్మగారికన్నా పెద్ద. బహుశ ఆవిడ కూడా నావలె మన్నిస్తుండాలి. అందునుంచి యిహనుంచి మా వాడిని అంటే నీ భర్తని నువ్వు. మూర్తి అని ఏకవచన ప్రయోగం మానేసి సంప్రదాయ సిద్ధంగా చక్కగా మీరు. అని అనడం నేర్చుకో—"

అని నీతిబోధ కొత్త కోడలు అయిన మంగతాయారుకి చేసింది శాంతమ్మ (అత్తగారు).

నేటి యువతి అయిన మంగతాయారు బి. ఎస్సీకి కోసం రాలేదు. అత్తగారు చాల సౌమ్యంగా చెప్పవలసింది చెప్పింది. అవే మాటలు అహంభావంతో, ధాంధూం అని చెప్పి వుంటే. ఆ ధోరణిలోనే జవాబు చెప్పివుండేదే. అయినా తాయారుకి కాస్త చికాకు వేసింది. తను భర్త అయిన మూర్తిని పిలవడం. పూర్తిగా తమ భార్యాభర్తల స్వవిషయం. ఇందులో అత్తగారి ప్రమేయం అనవసరంగా తోచింది. కాని పాత తరం మనిషి కదా అని సరిపుచ్చుకుంది. ఇంతకీ తన ఏకవచన సంబోధన. మూర్తి కోరిక మీదేను. బహుశా అది అత్తగారికి తెలీదేమో. అయినా తనే స్వయంగా ముఖం ముందు చెప్పేయడం కన్నా. కన్న కొడుకు చేత చెప్పించడం నాజూకుగా వుండేది. ఏమిటో చాదస్తం. కోడలు అని అనగానే ఎక్కడ లేని అధికారం వస్తుంది— అనుకుంది మనసులో.

"సరే" అని తన గదిలోకి మామూలుగా వెళ్ళిపోయింది. ఆవిడ బోధన వాక్యాలన్నీ మామగారు వింటున్నారు. కాని నోరు మెదపి ఏమీ అనకపోవడాన్ని మామగారిని మనసులోనే అభినందించింది

అయితే ఇహనుంచి భర్త అయిన మూర్తిని 'ఏవండీ' అని పిలవడం నేర్చుకోవాలి; కాదు అలవాటు చేసుకోవాలి. ఆఫీసు నుంచి మూర్తి రాగానే ఏవండీ అని పిలవడం ఎలాగో అదో మాదిరిగా వుంది తాయారుకి. ఆత్మీయత లేకుండా ఎవరో పై మనిషిని పిల్చినట్టు అనిపిస్తుందిగానీ ఏంచేయడం; తప్పదు. ఇంటికి పెద్దఅయిన అత్తగారి బోధ అడ్డు వచ్చింది.

* * *

అసలు తన పెళ్లి రిజిస్టర్డు పద్ధతిన జరగడం, మూర్తి దగ్గరి దూరపు బంధువులకు యిష్టం లేదని తెలుసుకుంది. దాన్నే మూర్తి స్పష్టపరిచాడు కూడా.

ఇంతలో ఆ మరునాడు తెల్లారుతూనే ఒకావిడ చిన్నపెట్టెతో దిగి. ఒక్కక్షణం కూడ వృధాచేయకుండా—

"ఏమే శాంతా! నీకు రౌడీ కోడలు వచ్చిందటగా! ఎవ్వరికీ చెప్పాచెయ్యకుండా ఇంగ్లీషు పెళ్ళి చేశావేంటి. విడ్డూరం!" అంటూ ఆరంభించింది. తన గదిలో నుంచి ప్రతీ అక్షరం వింది. మూర్తి మాత్రం నిద్దరలో వున్నాడు.

ఆవిడ వున్నది ఒకే ఒక్కరోజైనా మడి తడి పూజలు. పునస్కారాలు చేసి ఇరవై నాలుగు గంటలు నానా హంగామా చేసి వదిలిపెట్టింది. ఆవిడవి చాల సనాతన భావాలు. అవి ఆవిడని చూడగానే ఎవరికైనా తెలుస్తుంది. అయితే ఆవిడలో నీతి' విజాయితి హుందాతనం. వుండవలసిన హద్దులు (ముఖ్యంగా పై యింట్లో) వున్నాయా అవి ఆలోచిస్తే సరిఅయిన జవాబు ఖచ్చితంగా దొరకలేదు తాయారుకి. ఇంకా తాయారు అత్తవారి మనస్తత్వాలు పరిశీలించలేదు.

అనాడు నిద్ర లేస్తూనే అత్తగారి గొంతు కఠినంగా వినిపించింది.

"తాయారూ! తాయారూ!!"

"ఏవండీ" అని కళ్ళు నులుముకుంటూ పైకి వచ్చింది.

"నీకు ఎన్నేళ్ళు?" కఠినంగా వినిపించింది. నిద్రమత్తు వదిలిపోయింది.

"ఇరవై యేళ్ళ రెండు నెలలు" సరిగ్గా చెప్పింది

"ఛట్! అబద్ధం. నీకు ఇరవై అయిదు దాటాయి!" విస్తుపోయింది తాయారు. తీవ్రంగా కోపం వచ్చేసింది.

"అయితే తెలిసే ఎందుకడిగేరు?"

"ఏమిటీ తలబిరుసు? మా వాడికన్నా నువ్వు పెద్ద. దొంగ వయసు యిచ్చి మోసం చేశారు."

"అత్తయ్యా" తీవ్రంగా అంది— "ఏదో వూహించుకుని. మీ యిష్టం వచ్చినట్టు మాట్లాడ్డం బావుండ లేదు."

"ఏమే! నాకే నీతులు చెబుతున్నావ్. చిన్నంతరం. పెద్దంతరం లేకుండా! నేనెవ రని అనుకుంటున్నావ్!"

"మీరెవరయినా సరే. నేను మీరు అన్నట్టుగా మోసం చెయ్యలేదు. సరా!"

"ఆఁ! మాటకు మాట!"

"అయితే మీరన్నమాట ఏమిటి? నేను మీ అబ్బాయికన్నా పెద్ద అనే కదూ! సరే యిప్పుడు మీ అబ్బాయిగార్ని నేను మన్నించాలో. లేక ఆయనే నన్ను మన్నించాలో తేలవియ్యండి?" ఉక్రోషం పట్టలేక అనేసింది కొత్త కోడలు.

"ఏం చూసి మిడిసిపడిపోతున్నావే? బోడి బి ఏస్సీ చదవి."

మరేం వినిపించుకోకుండా తాయారు గదిలోకి పోయి, తన సర్టిఫికెట్లు అన్నీ ఫైలు లోనుంచి బయటపెట్టింది. తన జాతక చక్రం, సిద్ధాంతి గుణించి పసుపు మాట్కలు పెట్టినవి కూడా తీసి పైన వుంచింది. కళ్ళలో నుంచి నీరు ఆగడం లేదు. 'ముసిమాట అంటే తాయారు అసలు భరించలేదు.

ఇంతలో అత్తగారు తీవ్ర స్వరంతో "మూర్తీ, ఒరే మూర్తీ" అని పిలిచింది.

"లే మూర్తీ మీ అమ్మగారు హాట్ మూడ్‌లో వున్నారు" మూర్తి లేచి వెళ్ళాక కాంతమ్మ మనసులో వున్నదంతా కోరమండల్ ఎక్స్‌ప్రెస్ నడకలా గడగడ చెప్పింది కొడుకుతో.

"అయితే ఏమయిందే యిప్పుడు?"

"బాగుంది నాయనా? అంతా విని ఏమయిందంటావేమిటి? మనం మోసపోయాం రా. నాన్నా!"

మూర్తి సహనం తగ్గింది. అతి చికాకుతో ఒక్క కేక పెట్టాడు. "మంగా! మంగా! ఏమిటిది అంతా పొద్దున్నే" అన్నాడు.

మంగతాయారు వచ్చి తన జాతకం. సర్టిఫికెట్లు తెచ్చి మూర్తిచేతులలో పెట్టింది. మూర్తికి తల తేలికపడింది.

"అమ్మా! నువ్వు చాల మంచిదానివి. సంస్కారవరురాలవు. ఎవరో ఏదో చెప్పిపోతే అదే నిజం అని ఎలా నమ్మేవు? నేను లేనా? నన్నడిగితే పోలే! చూడు— నా పెళ్ళి పద్ధతి. తాయారు నన్ను పిలిచే పద్ధతి చాల కొత్త అనుభవాలు. ఆ రెండూ కిట్టనివాళ్ళు నీతో ఆడుకున్నారు. చిన్న వచ్చిన ఆపదే కదూ నీకు అన్నీ నూరిపోసింది. అటువంటి భేషజ భక్తుల మాటలు పట్టించుకోకమ్మా. ఇవిగో చూడు మంగకి సరిగ్గా ఇరవై యేళ్ళ రెండు నెలలు యింకా దాటడానికి ఒక వారం వుంది" అని జాతకం చూపించాడు.

తల్లి మాటల్లో జోరు తగ్గినా. తన మాట పోయిందన్న చింత ఎక్కువగా కనిపించింది. భర్త అనంతం కలుగచేసుకుంటూ "కాంతా! ఒక్క తొందరపాటు గుణం నీవు అదుపులో వుంచుకుంటే. ఎంత బాగుంటుంది" అన్నాడు. మామగారిని మనసులోనే అభినందించింది.

"చూడు కాంతా! పిల్లలు ఏవో కోరికలతో వుంటారు. మనకు అడ్డురానంతవరకు వినీ విన్నట్టు వూరుకోవాలి. నువ్వు కోడలుగా వచ్చిన రోజులు వేరు. ఈ రోజులు వేరు" అని అనంతం అంటుంటే—

"సరే మీరూ నన్నే అనండి" అంటూ కాంతమ్మ వంటింట్లోకి విసురుగా పోయింది.

*

(6వ పేజీ తరువాయి)

ఆపి ప్రమాదాన్ని తప్పించారు. హర్షాతిరేకంతో ప్రజా సందోహం "పండిట్ మౌంట్ బాటెన్‌కి జై" అంటూ చేసిన నినాదంతో సెంట్రల్ విస్టా పరిసరాలు ప్రతిధ్వనించాయి. ఆ చిరస్మరణీయమైన సన్నివేశం ఆ అపార జన సందోహాన్ని పులకాంకితులను చేసింది.

ఈ హడావిడిలో మౌంట్‌బాటెన్ శకటం రోడ్డునుంచి తప్పి, ప్రక్కదారి పట్టింది. అది తిరిగి రోడ్డు పట్టాలంటే. ఆ జన సముద్రంలో బ్రహ్మ ప్రళయమే. పతాకావిష్కరణ స్థలిని చేరుకోవాలంటే అసాధ్యమే.

ఈ మహా సంరంభంలో నగర ప్రముఖులు, మంత్రులు, విదేశ రాయబారులు కూర్చొనడానికి ఏర్పాటుచేసిన కుర్చీల పైకి జనం త్రోసుకు వచ్చారు.

అప్పటి ఇండియా సర్వసేనాని ఫీల్డ్ మార్షల్ అచిన్‌లెక్‌కు కూడా ఈ అవస్థ తప్పలేదు. భారతీయుల "మొరటుతనానికి" ఆయన విసుక్కున్నారు.

"ఏమి ఆనందం! ఏమి సంరంభం! తమ ఆనందోత్సాహాలను ప్రజలు ఈ విధంగా ప్రకటించుకుంటుంటే వారిని ఆపగలవారెవరు?" అని లార్డ్ మౌంట్‌బాటెన్ వ్యాఖ్యానించారు.

ఆ మహా సంరంభంలో తాను పతాక ధ్వజం వద్దకు వెళ్ళగలగడం అసంభవమని మౌంట్‌బాటెన్ నిర్ణయించుకున్నారు. ఆయన సంజ్ఞ చేయగానే ఆయన తరఫున సైనికులే బ్రిటిష్ పతాక అవరోహణను భారత జాతీయ పతాక ఆరోహణను జరపాలని నిర్ణయించబడింది.

బ్రిటిష్ జాతీయ గీతం "గాడ్ సేవ్ ది కింగ్"ను వాద్యబృందం ఆలాపిస్తుండగా, 150 సంవత్సరాల మన దాస్యచిహ్నమైన యూనియన్ జాక్ క్రిందికి దించివేయబడింది. "జనగణమన అధినాయక జయహే!" జాతీయగీతాన్ని గానం చేస్తుండగా, త్రివర్ణాంచిత భారత జాతీయ పతాక సగర్వంగా అంబర వీథులలో రెపరెపలాడుతూ ఎగరసాగింది.

ఆ మధురసన్నివేశానికి ఆనందంతో భారత మాత కన్నులు చెమ్మగిల్లినవా? అన్నట్టు సన్నటి వర్షపు జల్లు పడింది.

"ఝండా ఊంఛే రహే హమారా!"

అంతకు పూర్వం సంగతి నాకు జ్ఞాపకం లేదు కాని. అప్పటినుంచి దాదాపు ప్రతి ఆగస్టు 15 వతేదీన ఎక్కడో అక్కడ. ఎంతో కొంత వర్షపు జల్లులు పడుతూనే వున్నాయి? అయినా. ఇది శ్రావణమేఘాలు ఆకాశవీధిలో విచ్చలవిడిగా తిరిగే వర్షాకాలం కదా!